ప్రజల మాట ప్రగతి బాట

# నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం



రూప్లానాయక్ తండా ఉపసర్పంచ్ మోతీలాల్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

## ఎమ్మెల్యే గోవర్ధన్ సమక్షంలో 150 మంది చేరిక

డిచ్‌పల్లి/ఇందల్వాయి, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, యువకులు, వివిధ కుల సంఘాల సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. డిచ్‌పల్లి మండలం అమృతాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో 150 మంది గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఇందల్వాయి మండలం రూప్లా నాయక్ తండాలో స్థానిక ఉప సర్పంచ్ మోతీలాల్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## బాజిరెడ్డికి 80 ముదిరాజ్ కుటుంబాల మద్దతు

జక్రాన్‌పల్లి, నవంబర్ 19: మండలంలోని కొలిప్యాక్ గ్రామ ముదిరాజ్ సంఘానికి చెందిన 80 కుటుంబాలు బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు సంపూర్ణ మంద్దతు ప్రకటించాయి. ఈ మేరకు ఆదివారం ఏకగ్రీవంగీ తీర్మానం చేసి రూరల్ ముదిరాజ్ సంఘ పెద్దలు మొచ్చ శ్రీనివాస్, సంతోష్‌కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాలయ్య ముదిరాజ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ డీకొండ శ్రీనివాస్, సంఘ సభ్యులు సురేశ్, శంకర్, సాయిలు, గంగాధర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



రూరల్ సంఘ ప్రతినిధులకు తీర్మాన కాపీని అందజేస్తున్న ముదిరాజ్‌లు

### బీఆర్ఎస్ వస్తే కొత్త బీడీ పింఛన్లు

# కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ పాత కష్టాలు

- అవకాశం ఇస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తా
- రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


డిచ్‌పల్లి, నవంబర్ 19 : బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే కటాఫ్ తేదీని ఎత్తేసి కొత్తవారికి కూడా బీడీ పింఛన్లు ఇవ్వనున్నట్లు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోతే మళ్లీ పాత కష్టాలు తప్పవన్నారు. పదేండ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మూడోసారి అవకాశం ఇస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి, నాకాతండా, వడ్డెర కాలనీ, అమృతాపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీజీ గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. ప్రజల సంక్షేమాన్ని చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి దళిత బంధు, రైతుబంధు తదితర పథకాలను అడ్డుకున్నారని తెలిపారు. రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని, కాంగ్రెస్ వస్తే కరెంటు బాధలు తప్పవని అన్నారు. నాకాతండా గ్రామంలో సర్వీస్ రోడ్డు వేయిస్తానన్నారు. వడ్డెర కాలనీని గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయిస్తానని, కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేస్తానన్నారు. అమృతాపూర్‌లో బాజిరెడ్డికి గంగపుత్రులు చేపల వల, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ రెడ్డి, సర్పంచ్ తారాసింగ్, దండుగుల సాయిలు, ఉప సర్పంచ్ రాజలింగం, మోహన్‌రెడ్డి, యూసుఫ్, నవీన్‌రెడ్డి, పద్మారావు, నవీన్, ఫైజల్ పాషా, రవివర్మ, సాయినాథ్, భాస్కర్, ఆమేర్, కృష్ణ, నల్లవెల్లి సాయిలు, ఒడ్డెం నర్సయ్య, జాకిర్, చింత మహేశ్ పాల్గొన్నారు.

**తండాలను జీపీలుగా చేసిన ఘనత బీఆర్ఎస్‌దే..**

ఇందల్వాయి, నవంబర్ 19 : తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులే పాలించుకునే అవకాశం కల్పించిన ఘతన సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదే నని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో రాష్ట్రంతోపాటు రూరల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఇందల్వాయి మండలంలోని చాంద్రాయన్‌పల్లి, దేవీతండా, మెగ్యానాయక్ తండా, రంజిత్‌నాయక్ తండా, చాంద్రాయన్‌పల్లి తండా, గంగారాం తండా, రూప్లానాయక్ తండా, త్రియంబక్‌పేట్ ఇందల్వాయి తండా గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులు, బోనాలు, యువకులు బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌ను ప్రత్యేకంగా సంప్రదించి బంజారాలకు ఎక్కువ మొత్తంలో పోడు పట్టాలు అందించామన్నారు. ఇంకా భూ సమస్యలుంటే వాటిని కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోమన్, జడ్పీటీసీ గడ్డం సుమనా రవిరెడ్డి, ఎంపీపీ రమేశ్‌నాయక్, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ మోహన్‌నాయక్, విండో చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు ఆరెట్టి రఘు, రాము తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మెంట్రాజ్‌పల్లిలో బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు



ప్రచారంలో భాగంగా ఎత్తు తండాలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

# బీఆర్ఎస్‌తోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

ఇందల్వాయి/జక్రాన్‌పల్లి/ధర్పల్లి/నిజామాబాద్ రూరల్/సిరికొండ, నవంబర్ 19: బీఆర్ఎస్‌తోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే కొత్తగా సౌభాగ్యలక్ష్మి, రేషన్ ద్వారా సన్న బియ్యం, ప్రతి కుటుంబానికీ బీమా, రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందుతుందని వివరించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో జడ్పీటీసీ గడ్డం సుమనా రవిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించారని, బీఆర్ఎస్‌కు ఓటేసి ఎమ్మెల్యేగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, సర్పంచ్ నరేశ్, ఎంపీటీసీ బాబూరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు పులి వసంత, నాయకులు గడ్కోల్ శ్రీనివాస్, పులి సాగర్, నగేశ్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రిత్విక్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్, ఆకాశ్ తదితరులు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ రూపొందించిన మ్యానిఫెస్టోను ఇంటింటికీ వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ధర్పల్లి మండలంలో ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్ రెడ్డి, నాయకులు నజీర్, పోతరాజు, సురేశ్, సురేందర్‌గౌడ్, అబ్దుల్ మాజిద్, లొక్కిడి సంతోష్, సోమ శేఖర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తరపున ముమ్మరంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని ఓటర్లకు సూచించారు.

రూరల్ మండలంలోని కాంగ్రెస్ అభ్యర్థి సొంత గ్రామమైన జలాల్‌పూర్‌లో బీఆర్ఎస్ ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నదని నాయకులు తెలిపారు. గ్రామంలో మెజారిటీ ఓట్లు కారుగుర్తుకే వస్తాయని నాయకులు ధీమా తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి తరపున 30 మంది యువకులు గడప గడపకూ ప్రచారం చేశారు.

సిరికొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల క్షేమం కోరే బాజిరెడ్డి గోవర్ధన్‌నే గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఎన్నం రాజిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దువ్వూరి సంతోష్, రామకృష్ణ, మురళి, బద్రి పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి మండలం పడకల్‌గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిరికొండ మండలకేంద్రంలో



ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సుమనా రవిరెడ్డి



రూరల్ మండలం జలాల్‌పూర్ గ్రామంలో యువకుల ప్రచారం